# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యువతకు ఉపాధి



2

### తన భూమిని మాజీ సర్పంచ్ పట్టా చేసుకున్నాడని

# వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

### గడ్డిమందు తాగిన వృద్ధుడు, పరిస్థితి విషమం



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** తన భూమి పట్టా చేయమని కాగితాలు ఇస్తే మాజీ సర్పంచ్ పట్టా చేసుకున్నాడని రాచర్ల బక్కయ్య అనే వృద్ధుడు సోమవారం ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన బక్కయ్య 1-06 ఎకరా 6 గుంటల భూమి పట్టా చేయాలని అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచు రాచర్ల సారయ్యకు కాగితాలు అప్పగించాడు. కొన్ని రోజులకు గడిచిన తర్వాతా చూస్తే పట్టా మాజీ సర్పంచ్ పేరున మారింది. ఇదేంటని అడిగితే సమాధానం చెప్పడం లేదు. తన భూమి తనకు చేయాలని గత కొన్ని నెలలుగా పట్టుబడుతున్న దాటవేస్తూ వస్తున్నాడు. గత్యంతరం లేక వృద్ధుడు సారయ్య ఇంటి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. గమనించిన స్థానికులు ఆటోలో ములుకనూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనమేరకు అక్కడ నుండి 108 అంబులెన్స్లో వరంగల్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.



వైభవోపేతంగా

# లింగమంతుల స్వామి జాతర

### భారీగా తరలివచ్చిన భక్తులు



**మణుగూరు, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అడవి ప్రాంతంలో కొలువై వేయించి ఉన్న లింగమంతుల స్వామి జాతర సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. మణుగూరు మండలంలో రేగులగొండి చెరువు దట్టమైన అటవీ ప్రాంతంలో వందల సంవత్సరాల క్రితం వేయించి ఉన్న లింగమంతుల స్వామి విగ్రహం అతి పవిత్రమైనదిగా భావిస్తారు. మొదట్లో ఈ లింగమంతుల స్వామి జాతరను ఆ ప్రాంతంలో ఉండే గిరిజనులు మాత్రమే నిర్వహించేవారు. మారిన కాలా అనుగుణంగా మైదాన ప్రాంతాల్లో నివసించే భక్తులు కూడా లింగమంతున స్వామి వైపు ఆకర్షితులయ్యారు. పురాతన కాలంలో రేగులుగొండి చెరువు ప్రాంతంలో శివపార్వతులు ఒకరోజు సంచరించి విశ్రాంతి తీసుకున్న ప్రదేశం అని స్థానిక భక్తులు విశ్వసిస్తారు. లింగమంతుల స్వామి విగ్రహము సింగరేణికి అనుసంధానం చేస్తూ పరిసర ప్రాంతాల్లో ఉండటంతో, లింగమంతుల స్వామి జాతరకు సింగరేణి తమ వంతు సహకారమే అందించింది. ఆలయ అభివృద్ధికి జాతర నిర్వాహక బాధ్యతల్లో తమ వంతు సహకారాన్ని అందిస్తూ అన్ని ఏర్పాట్లు సింగరేణి సంస్థ చేసింది. జాతరను పురస్కరించుకొని అనేక ప్రాంతాల నుంచి వందల మంది భక్తులు భారీగా తరలివచ్చారు. వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో లింగమంతుల స్వామికి పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రసాదాలు స్వీకరించారు. ఈ లింగమంతుల స్వామి విగ్రహము మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో అశ్వాపురం మణుగూరు మండలాలను

మిగతా 2లో



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కొడంగల్, ఫిబ్రవరి 17, (నినాదం న్యూస్):** బిఆర్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. బొంరాస్ పేట్ మండలంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి టపాకాయలు కాల్చి, జై కేసీఆర్ జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీలు శేరినారాయణ రెడ్డి, గుండుగారి తిరుపతయ్య, గూని మల్లేష్ గౌడ్, రవిగౌడ్, లక్ష్మణ్ నాయక్, నెహ్రూ నాయక్, కోట్ల మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

**హరితసేన ఆధ్వర్యంలో..**

కేసీఆర్ జన్మదిన సందర్భంగా హరిత సేన ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నాయకులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎర్రన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న పదేళ్ల కాలంలో హరితహారం పేరిట లక్షలాది మొక్కలు నాటించాలనీ, స్వచ్ఛ తెలంగాణ గా వెలుగొందాలనేదే కేసిఆర్ లక్ష్యమని అన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని కొనసాగించిన కేసీఆర్ జన్మదినం సందర్భంగా హరిత సేన ఆధ్వర్యంలో మొక్కలు నాటినట్లు ఆయన అన్నారు.

## మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) :** వైశ్య కుల గురువు శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళ దీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం నగరంలోని ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దంపతులు పాల్గొని శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూలమంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హెూమం, ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము

మిగతా2లో

# వైభవోపేతంగా లింగమంతుల స్వామి జాతర

(మొదటిపేజీ తరువాయి..)

అనుసంధానం చేస్తూ జాతర నిర్వహించడంతో, మణుగూరు అశ్వాపురం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరను పురస్కరించుకొని జాతరలో గిరిజనులకు గిరిజనేతరులకు అవసరమయ్యే వేపకు వస్తువులను విక్రయించారు. లింగమంతుల జాతరకి వచ్చిన భక్తులు రేగులుగండి చెరువులు పుణ్య స్థానాలు ఆచరించి లింగమంతులస్వామికి పూజలు నిర్వహించారు. జాతరలో పాల్గొనే భక్తులకు ఆలయ కమిటీ సింగరేణి యాజమాన్యం మంచినీరు సౌకర్యం కల్పించారు. ఈ జాతరలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే సిపిఐ పార్టీ నాయకులు బుల్లోజు అయోధ్య చారి పాల్గొని పూజలు నిర్వహించారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి..)

కాని అమ్మాయిలు, అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము, అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, పూజ్యస్వామి వారి అనుగ్రహ భాషణము, మంగళహారతి, మహామంత్ర పుష్పము,మహదాశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మారాం గుప్తా, పెద్ది రాజేందర్ గుప్తా, పెండ్యాల శ్రీనివాస్ గుప్తా, పాల్తి రవికుమార్ గుప్తా, పార్శి రాఘవేందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, భక్తులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ లైట్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు మంజూరు



**అల్వాల్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** ప్రైవేటు కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న స్ట్రీట్ లైట్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు గత ఐదునెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. అందుకు కాంట్రాక్టు ఉద్యోగులు పనులు చేయకుండా నిరసన తెలుపుతున్నారు. ఈ మేరకు సోమవారం కాంట్రాక్టర్ జిహెచ్ఎంసి కాంట్రాక్టు స్ట్రీట్ స్ట్రీట్ లైట్ వర్కర్స్‌కు బకాయి ఉన్న జీతాలను చెల్లించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యువతకు ఉపాధి

- కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉపాధి లభిస్తుందని ఆ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కెపిహెచ్బి లోని ఆయన కార్యాలయంలో సోమవారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సతీష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడంతోనే 50 వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీతోనే యువత ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చారన్నారు. విదేశీ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి రంగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీలో చేరిన యువతకు సముచిత స్థానం ఉంటుందని ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శేరి భువన్ రెడ్డి, పీటర్ వీరా, జిఆర్పీ నాయక్, సాయి, గణేష్, లోకేష్, అరవింద్, అశోక్, వెంకీ, దినేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం మెచ్చిన ఏకైక నాయకుడు మోదీ..

- మాట ఇస్తే తప్పని వ్యక్తి మోదీ
- మాట ఇస్తే నెరవేర్చే పార్టీ బిజెపి
- మల్కాజ్‌గిరి ఎంపీ, బిజెపి రాష్ట్ర అగ్ర నాయకులు ఈటెల రాజేందర్




**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** ఒకనాడు భారత్ ను ప్రపంచ దేశాలు చిన్నచూపు చూసేవని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత ప్రపంచ దేశాలు భారత్ కు సలాం కొడుతున్నాయని, ప్రపంచం మెచ్చిన ఏకైక నాయకుడు ప్రధానమంత్రి మోదీ అని మల్కాజ్గిరి ఎంపీ బిజెపి రాష్ట్ర అగ్రనాయకులు ఈటెల రాజేంద్ర అన్నారు.కోదాడ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వికసిత భారత్ వికసిత బడ్జెట్ విశ్లేషణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...కాంగ్రెస్ వాళ్ళు పార్లమెంట్ లో మాట్లాడేవిధానం చూస్తే జాలి వేస్తుంది.బడ్జెట్ రాష్ట్రాల వారీగా పెట్టరు అనే విషయం కూడా వారికి తెలియదా .అలా మాట్లాడడానికి సిగ్గుండాలన్నారు.వికసిత్ భారత్ కోసం ఇప్పుడు బడ్జెట్ పెట్టుకుంటున్నాం. ఈ పదేళ్ల బడ్జెట్ – 2014 కంటే ముందు బడ్జెట్ నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.ప్రపంచంలో ఎవరికి ఆకలి వేసిన అన్నం పెట్టే సత్తా ఇప్పుడు భారత్ కి ఉంది, కానీ మనకు ఇబ్బంది వస్తే ఏ దేశం మన ఆకలి తీర్చలేదు...అన్నారు. కరోనా సమయం నుండి కోట్ల ప్రజానీకానికి 5 కేజీల బియ్యం ఇస్తున్న దేశం మనది... అని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో పారే మురుగు కాలువలు, నడిచే రోడ్లు, తడి పొడి చెత్త షెడ్లు, లైట్లు, స్మశాన వాటికలు, రైతు వేదికలు అన్నీ కేంద్రం ఇచ్చే నిధులే అని,హైదరాబాద్ లో ఉన్న రైల్వే స్టేషన్ అన్నీ రెండు వేల కోట్లు పెట్టి ఆధునికరిస్తున్నారని తెలిపారు. విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చేస్తున్నారు...11 లక్షల కోట్లు కాపిటల్ ఎక్స్పెండేచర్ కోసం ఖర్చుపెడుతున్నారు....మూడున్నర కోట్ల మందికి ఇల్లు కట్టించారు... ప్రపంచంలో దేశంలో ఉన్న నేను భారతీయుణ్ణి అని గర్వంగా చెప్పుకుంటున్నాము అంటే అది మోదీ వల్లనే... ఉద్ఘాటించారు..రామమందిరం కట్టించి మన విశ్వాసాలు కాపాడారు.ఇక్కడే కాదు గల్ఫ్ దేశాల్లో కూడా గుడి కట్టించిన ఘనత మోడీ గారిది. . ఆయన పేర్కొన్నారు. విజ్ఞావంతులైన విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని బిజెపి పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడుతున్న ఉమ్మడి వరంగల్ ,ఖమ్మం ,నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడుతున్న పులి సర్వోత్తమ్ రెడ్డినిమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో... మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నూనె సులోచన బులిశెట్టి కృష్ణయ్య అక్కిరాజు యశ్వంత్ కనగాల నారాయణ అంజి యాదవ్ ఓరుగంటి కిట్టు సాతులూరి హనుమంతరావు ఓరుగంటి పురుషోత్తం కోట కొమ్ముల భాగ్యలక్ష్మి పట్టణ అధ్యక్షుడు గోదేశి లక్ష్మణ్ కొండ్లె రవికుమార్ జనార్ధన్ చిలుకూరు శ్రీనివాస్ చిట్టిబాబు

# చేవెళ్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**చేవెళ్ల ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పెద్దల ప్రభాకర్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు.పటాకులు కాల్చుతూ జై బీఆర్ఎస్ కేసీఆర్, అంటూ నినదించారు. అనంత మండల కేంద్రంలోని చేవెళ్ల ప్రభుత్వ దవఖానాలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మంగల్ బాలరాజ్ మాజీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ దేశముల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కర్నె శివప్రసాద్, విగ్నేష్ గౌడ్ అంజన్ గౌడ్ అబ్దుల్ గని కసిరె వెంకటేష్ శేరి రాజు దండు సత్యం మహేందర్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి17 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజల కలాలు నెరవేర్చాలని మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదినాన్ని నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మియాపూర్ డివిజన్ లోని ముఖ్య నాయకులు వివేకానంద ఆశ్రమం నందు ఈరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు రోజా, గోప్రారాజు శ్రీనివాస రావు రాజేష్ ,శ్రీశైలం, రమేష్ కురుమ, గోల్కొండ రవి, బిఆర్ఎస్




శేర్లిలింగంపల్లి నాయకులు రాజు, వడ్డే రాజ్, రాజు యాములవలస ముజీబ్ ,రోహిత్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మిర్చి మార్కెట్ ముట్టడిని జయప్రదం చేయండి: రైతు సంఘం పిలుపు

**ఖమ్మం, ఫిబ్రవరి17(నినాదం న్యూస్):** మిర్చి ధర తగ్గించి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మిర్చి ధర తగ్గింపును నిరసిస్తూ మంగళవారం జరిగే మిర్చి మార్కెట్ ముట్టడి, ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం సోమవారం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ జెండాపాటలోనే కుదింపు జరుగుతుందని, ఆ తర్వాత మరో రెండు, మూడు వేల రూపాయలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. పెట్టుబడి ఆధారంగా వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరను నిర్ణయించాలని సుదీర్ఘ కాలంగా జరుగుతున్న ఆందోళనను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి క్వింటా రూ. 25వేలు తగ్గకుండా కొనుగోలు చేయాలని, మిర్చి కొనుగోలుకు నాఫెడ్ను రంగంలోకి దించాలని




గోవిందరావు డిమాండ్ చేశారు. వ్యాపారులు సిండికేట్గా మారి ధరను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. మిర్చి ధర తగ్గింపుపై మంగళవారం జరిగే ఆందోళన, ముట్టడి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని మిర్చి ధర పెంపు కోసం జరిగే పోరాటాలకు మద్దతునివ్వాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్నవెంకటరెడ్డి, రామ్మూర్తి, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదవ్ నాయకులు మల్లిబాబు, సింహాద్రి

**ఖమ్మం, ఫిబ్రవరి17( నినాదం న్యూస్):** నూతన వధూవరులను జిల్లా యాదవ సంఘం నాయకులు మేకల మల్లిబాబు, చిత్తారి సింహాద్రి యాదవులు ఆశీర్వదించారు. సోమవారం  సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి బోయిన తిరుపతిరావు - మల్లిక ల కూతురు శ్రీహారిక - సతీష్ యాదవ్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన యాదవులు జిల్లాలో యాదవ సంఘాల గ్రూపుల రకాలు గురించి చర్చించగా అఖిల భారత యాదవ మహాసభ 1924లో యాదవ మేధావులతో, స్వాతంత్రం రాకముందే ఏ సంఘాలు పుట్టకముందే కేవలం అఖిల భారత యాదవ మహాసభ ఒక్కటే స్థాపించబడిందని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ చూసినా విస్తరించిందని, అఖిల భారత యాదవ మహాసభ జండా క్రింద ఈనాడు ఉత్తర భారత దేశంలో ప్రభంజనం సృష్టిస్తున్నాయని, భారతదేశాన్ని ప్రభావితం చేస్తున్నాయని, మంత్రులు ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులుగా పని చేశారని, అయితే ఈనాడు కొంతమంది



స్వార్థం కోసం కొత్త సంఘాలు పెట్టుకుంటున్నారని, ఒకప్పుడు వాళ్లు కూడా అఖిల భారత యాదవ మహాసభ జెండా కిందనే తిరిగారని, ఏదో ఒక రోజు మళ్ళీ ఆ జెండా కిందికే రావాల్సిన అవసరం ఉంటుందని నాయకులు వ్యాఖ్యానించారు. అఖిల భారత యాదవ మహాసభను అవహేళన చేయాలని ప్రయత్నిస్తే దానికి తగిన మూల్యం కూడా చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు దాసరి లింగమల్లు, మారబోయిన రాము యాదవ్, మద్దె బోయిన రమేష్ మరియు ఇతర యాదవ సంఘం నాయకులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**అల్వాల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ ప్రధాన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా అల్వాల్ లో బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేసి వేడుకలు జరుపుకున్నఅనంతరం ఓల్డ్ ఆల్వాల్ యు.పి.హెచ్.సి సెంటర్లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే  మర్రి రాజ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్ పండ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి మారు పేరుగా ప్రఖ్యాతి గాంచిన కేసీఆర్ గారి పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాష్ట్రం సుభిక్షంగా, రైతులు రాజులా కేసీఆర్ పాలన సాగిందని. అలాంటి మంచి రోజులు మరలా వస్తాయని,  వచ్చేది, బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే అని మర్రి అన్నారు. మహనీయుడి జన్మదిన సందర్భంగా పేదలకు పండ్లు పంచడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ యం.బి.సి. డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్,కార్పొరేటర్లు విజయ శాంతి రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నార్ల సురేష్, డిల్లీ పరమేష్, శోభన్ బాబు, నరేందర్ రెడ్డి లడ్డు  యాదగిరి గౌడ్, పవణ్, శరణ్ గిరి, సాదిక్ ప్రశాంత్ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముల్కనూరులో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సోమవారం  బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన ఈ వేడుకలలో హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్, సదానందం, కండే సుధాకర్ కన్నం నరేష్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపార్ నమోదు త్వరగా పూర్తి చేయాలి

## మండల విద్యాధికారిని సునీత రాణి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** ఆపార్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పలు స్కూల్లలో నమోదును పరిశీలించారు. హనుమకొండ జిల్లా ఎమ్మిదేవరపల్లి మండలంలోసోమవారం బుడగ జంగాల కాలనీ ప్రభుత్వ పాఠశాలలో నమోదు పరిశీలన.ఇప్పటివరకు మండలంలో 75 శాతం ఆపార్ నమోదు పూర్తయినట్లు తెలిపారు. ఆధార్ కార్డు లేని విద్యార్థులు, ఆధార్ కార్డులో, స్కూల్లో డేట్ అఫ్ బర్త్ తప్పుగా ఉన్న విద్యార్థులవి 25 శాతం పెండింగ్ ఉన్నట్టు తెలిపారు.ఆపార్ నమోదులో భీమదేవరపల్లి మండలం జిల్లాలో రెండవ స్థానంలో ఉంది.ఆధార్ కార్డు లేని విద్యార్థులు 10 మంది ఉన్నారని, తహసిల్దార్ తో మాట్లాడి వారికి ఆధార్ కార్డు జారి గూర్చి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు అన్ని పాఠశాలల్లో స్నాక్స్ ఇస్తున్నారు.100% ఉత్తీర్ణత కోసం 10 విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

## ముల్కనూర్ ఎస్సై సాయిబాబు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అనుమతులు లేకుండా స్థానిక చెరువులు వాగుల నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తే పోలీస్ కమిషనర్, ఆదేశాల మేరకు వారిపై తగు చర్యలు తీసుకుంటామని స్థానికంగా నిర్మాణాలు చేపట్టేవారు సంబంధిత అధికారుల నుండి అనుమతి పత్రాలు పొందిన తర్వాతే ఇసుక తరలించాలని అన్నారు.

# శంకర్పల్లి మండల మాల మహానాడు కమిటీ ఎన్నిక

**చేవెళ్ల ఫిబ్రవరి17(నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ,మాలల అభ్యున్నతి కొర్కై నిరంతరం కృషి చేస్తూ,సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేయుటకై, సోమవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల మాల మహానాడు కమిటీని అందరి సమక్షంలో,అందరి ఆమోదంతో ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులు మల్లెపూల శంకరయ్య కచ్చిరెడ్డి గూడెం, ఉపాధ్యక్షులుమాదోల్ల మల్లికార్జున్ చందిప్ప, అధ్యక్షులు నీరటి వెంకటేష్ టంగుటూరు, ప్రధాన కార్యదర్శి బేగరి నర్సింలు బుల్కాపూర్, కోశాధికారి రమేష్ చిన్నన్న గూడెం, కార్య నిర్వాహక సభ్యులు నక్క సతీష్ కొజ్జాగూడ,మర్రివాగు రాములు కొండకల్, వెంకటరాజు కొండకల్, మాల మానేయ్య అంతప్పగూడ,మధు గణేష్ నగర్,కోడి విష్ణు టంగుటూరు,బేగరి జంగయ్య జన్వాడ,బేగరి కుమార్ సింగపూర్,మాల మహేష్ మోకిలా,నామాల బుజ్జయ్య భయాన్నగూడ, కొత్తపల్లి మహేష్ బాబు మాసాని గూడ, జైపాల్ అలంకన్గుడ,సాయికుమార్ గోపులారం, లక్ష్మణ్ పరవేద, నరేందర్, శీను,గాజుల గూడ,బేగరి ఆకాష్,మాల ప్రకాష్, కొత్తపల్లి, జగదీష్ చిన్న శంకర్పల్లి,శేఖర్ చందిప్ప,ప్రచార కార్యదర్శులు మాల మాణిక్యం బుల్కాపూర్, నక్క నవీన్ కుమార్ కొజ్జాగూడ, రవి పర్వేద, గుట్ట మహేందర్ అమ్దిపురం శ్రీకాంత్ బుల్కాపూర్, కోడి కిరణ్ శంకర్పల్లి,ముఖ్య సలహాదారులు మాల బాలయ్య, మాల నర్సింహులు,బండారి బాలకిషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఎస్సీ ఉప కులాల వర్గీకరణ 2011జనాభా ఆధారంగా చేయడం అశాస్త్రీయమైనదని, అందులో మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం అన్యాయమైనదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో పునరాలోచన చేయాలని,లేని పక్షంలో రాబోయే రోజుల్లో మాలల సత్తా ఏమిటో చూపిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మాల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు

# తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, ఫిబ్రవరి 17( నినాదం న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్బంగా ఈరోజు మమత హాస్పిటల్ నందు కేక్ కటింగ్ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనైనది. కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ 35 పార్టీలను ఏకం చేశారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఒక్కడిగా బయలుదేరి రాష్టాన్ని సాధించారు.2023లో తెలంగాణ ప్రజలు కొంచెం తికమక్క పడ్డారు,ఇప్పుడు ప్రజలకు అర్థమైంది. బీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో కొన్ని వేల అప్లికేషన్లు వచ్చేవి కాంగ్రెస్ పాలనలో సరైన సదుపాయాలు లేక దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారు. కేసీఆర్ కు పేరు రాకూడదని కేసీఆర్ కట్టిన అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు ఓపెన్ చేయట్లేదు కేసీఆర్ కట్టిన సెక్రటేరియట్లో రాత్రిపూట వర్క్ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చారు. కాంగ్రెస్ పాలనలో పేర్లు మార్పు తప్పితే ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు. తెలంగాణ సమాజం ఆలోచిస్తున్నారు..జరిగిన పొరపాటు కు చింతిస్తున్నారు 14 నెలల్లోనే కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ లాంటి పరిపాలన దక్షకుని కోరుకుంటున్నారు.అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే....బీఆర్ఎస్ పార్టీ. ఎక్కడ ఉన్నా ప్రజల గుండెల్లో కేసీఆర్




ఉన్నారు.కేటీఆర్ నాయకత్వంలో ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా ముందుకు పోయింది. లంగచర్ల గిరిజన రైతులకు కేటీఆర్ అండగా నిలిచారు. కాంగ్రెస్ పాలనలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు.రుణమాఫీ అరకొరక చేశారు.

రైతుల పండించిన ఏ పంటకు కాంగ్రెస్ పాలనలో గిట్టుబాటు ధర లేదు. 420హామీలు, ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా సరిగ్గా అమలు కాలేదు.ప్రజల ఆశపడి ఓటు వేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిలదీయాలి.కెసిఆర్ సక్కగా నిలబడుడు కాదు తెలంగాణ సమాజాన్ని చక్కగా నిలబెట్టిండు.కేసీఆర్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించి తెలంగాణ సమాజం కోసం పాటుపడాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు %=జీజ% కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మండల అధ్యక్షుడు వీరునాయక్,మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారిలో పిన్ని కోటేశ్వరరావు,బొమ్మెర రామ్మూర్తి, పల్లి ఉపేందర్,మాతంగి అనిల్ శరత్,మిరియాల రమేష్,మున్నా,చంటి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు. మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగయ్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు.1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు నైజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితులైన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు.1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో అర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటిం చేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచిం చిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితు డయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి... 'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూల వాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

## తేజ పాఠశాలను

# సందర్శించిన సింగరేణి కాలరీస్ పాఠశాలల కమిటీ



**కోదాడ, ఫిబ్రవరి 17( నినాదం న్యూస్):** కోదాడలో తేజ విద్యాలయ పాఠశాల విద్యా విధానాలను పరిశీలించడానికి సింగరేణి పాఠశాలల కమిటీ సోమవారం సందర్శించడం జరిగింది. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 13 పాఠశాలలో 10,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, గోదావరిఖని, మందమర్రి లలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాలలు నడుస్తున్నాయి.విద్యలో మెరుగైన విద్యా విధానాలను అనుసరిస్తున్న కోదాడ తేజ విద్యాలయ గురించి ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ పాఠ్య పుస్తకంలో ఒక పాఠ్యాంశం గా చేర్చిన విషయం తెలుసుకున్న సింగరేణి యాజమాన్యం వారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అధ్యయనం కోసం ప్రత్యేకంగా కోదాడ పంపించడం జరిగింది. తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాదేవి మరియు డైరెక్టర్ సోమిరెడ్డి పాఠశాల విద్యావిధానాలను చూపించి వివరించడం జరిగింది. విద్యార్థులకు ఒత్తిడి లేకుండా ఆడుతూ పాడుతూ చదువుకునే విద్య జీవన నైపుణ్యాలను అందిస్తాయని సోమిరెడ్డి వివరించారు. పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మ్యాథ్స్, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లను చూపించారు. అలాగే విస్తృతమైన విజ్ఞానం పొందడానికి సులువైన గ్రంథాలయం , సృజనాత్మకత నైపుణ్యాలను పెంచే క్రాఫ్ట్ , చిత్ర లేఖనం , సంగీతం, నృత్యం గదులను చూపడం జరిగింది. విద్యార్థులు కూరగాయలు సేద్యం చేయడం కోసం తయారుచేసిన మాతోట కార్యక్రమాలను వివరించారు.విద్యార్థులకు విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలను నేర్పే విధంగా ఆటలు,ఆత్మరక్షణ కళల ప్రాధాన్యత వివరించారు. జ్ఞాపకశక్తిని పెంచే చదరంగం ఆట ఒక పీరియడ్ గా విద్యలో భాగం చేయడం, సామాజిక అవగాహన కోసం వార్తా పత్రిక పఠనం చదువుల్లో భాగం చేయడమైనది కమిటీకి వివరించారు. సింగరేణి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పురుషోత్తం, సుందర్ రావు, కళ్యాణి, ఫుల్ సింగ్, అర్ల రెడ్డి పాల్గొన్నారు.

## నాగిళ్ల లక్ష్మమ్మ మృతి చాలా బాధాకరం



**చింతపల్లి , ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** మండలంలోని వింజ మూరు గ్రామానికి చెంది న బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు బాల య్య మాతృమూర్తి నాగిల్ల లక్ష్మమ్మ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వింజమూరు గ్రామంలో నాగిల్ల లక్ష్మమ్మ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట దండేటికర్ ప్రసాద్, దండేటికార్ మోహన్ ,అరెకంటి రాధాక్రిష్ణ, మిడిదొడ్డి లక్ష్మయ్య, మిడిదొడ్డి రామస్వామి, అరేకంటి మురళీ,విజయ్, ఏర్పుల జంగయ్య ,పోలే చిన్న బండ్ల కాశయ్య, తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ

## వార్షికోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



**కోదాడ, ఫిబ్రవరి 17 ( నినాదం న్యూస్):** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగా పురం అభయ ఆంజనేయ స్వామి ఆలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల గోడపత్రికను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు ఆలయ నూతన చైర్మన్ కుర్రి గోపయ్య యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,చిత్తలూరి శివయ్య లతో కలిసి ఆవిష్కరించారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మం డల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోసోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. స్థానిక ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నాయకులు ఉజ్జని విద్యా సాగర్ రావు, పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, మహిళా అధ్యక్షురాలు కొప్పుల బాలమణి, కుంభం శ్రీశైలం,నాదిరి శ్రీశైలం,ఎదుళ్ల గిరిబాబు,దండేటికార్ ప్రసాద్,వంకుడావత్ బాల్ సింగ్ నాయక్,దండేటికార్ మోహన్,చందర్ నాయక్,బొరిగం బాలకృష్ణ,యం.డి ఖాలేద్,నల్ల శంకర్,ఎర్ర వెంకటయ్య,ఉప్పల యాదయ్య,ఆరెకంటి జంగయ్య,జక్కుల వెంకటయ్య,వరికుప్పల కృష్ణ,జర్పుల రాజు,తంగేళ్ల శ్రీనివాస్,సిమర్ల కృష్ణ శ్రీను యాదవ్,మాచర్ల శ్రీశైలం,పరమేష్,కుర్మేటి వెంకటేష్,ఐతమోని ధన్ రాజ్, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకణ

## వేడుకల్లో పాల్గొన్న కంకణాల



**చింతపల్లి, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన ఎలిమినేటి సైదులు సంతోష ల కూతురు శ్వేత,కుమారులు చరణ్, మణికంఠ ల నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిరంజీవులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిమర్ల కృష్ణ యాదవ్,మాచర్ల శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ జీఎంగా శ్రీనివాస్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** శ్రీరాంపూర్ జీఎంగా శ్రీనివాస్‌ను నియ మిస్తూ సింగరేణి ఉన్న తాధికారులు సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. బెల్లంపల్లి జీఎం గా విధులు నిర్వహిస్తున్న ఆయ న్ని శ్రీరాంపూర్ ఏరియా కు బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహించిన జీఎం సూర్యనారాయణ డైరెక్టర్ గా పదోన్నతి పొందారు.

## కులగణన, ఎస్సీ వర్గీకరణలో

## మంత్రి ఉత్తమ్ పాత్ర కీలకం



**కోదాడ, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేయడం కాంగ్రెస్ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన కులగణన కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అభినందనలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైందని అభివర్ణించారు. కాంగ్రెస్ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాత్ర కీలకమన్నారు. అంతేకాకుండా కృష్ణ జిల్లాలో నికర వాటా కోసం ఉత్తంకుమార్ రెడ్డి అలుపెరిగిన పోరాటం చేస్తున్నారని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేస్తున్న సేవ నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర బాధ్యతలతో పాటు కోదాడ హుజూర్నగర్ అభివృద్ధికై కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పదంలోకి తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత నిధులను కేటాయించి రెండు నియోజకవర్గాలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతారని వారి సారథ్యంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**చింతపల్లి ,ఫిబ్రవరి 17 ( నినాదం న్యూస్):** క్రీడలు శారీరక ధారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వూరే రాములు స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ పూర్వక వాతావరణం లో క్రీడలు నిర్వహించాలని సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి సి.క్రికెట్ అసోసియేషన్ సభ్యులు గోవిందు ప్రసాద్, కొప్పుల శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ ముషవర్, ఊరే జ్ఞానేశ్వర్, బిక్షం, గజ్జల మల్లారెడ్డి, గోవిందు శివ, కొప్పుల శంకర్, కోటి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్న గట్టు లింగమంతుల జాతర

**-నల్లబండగూడెం రెడ్లకుంట గ్రామాలకు పోటెత్తిన భక్తజనం**
**-జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ/రూరల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామంలో చిన్నగట్టు లింగమంతుల స్వామి జాతర సోమవారం రెండోరోజు భక్తులరద్దీ నెలకొంది. మహిళా భక్తులు స్వామివారికి చెన్నపట్నం తీసి పాలపొంగళ్లు సమర్పించి, నైవేద్యంగా స్వీకరించారు.జాతర సందర్భంగా సోమవారం రాత్రి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట ప్రదర్శనలు నిర్వహించినట్లుగా ఆలయ నిర్వహకులు తెలిపారు.రెడ్లకుంట గ్రామంలోని లింగమంతుల స్వామి జాతరను గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు.నల్లబండగూడెం జాతరలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జాతరలు తెలంగాణ యొక్క అస్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయని, పురాతన కాలం నుండి వస్తున్నటువంటి ఆచార సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు.జాతర సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కంచుకంటి బాబు. ముంద్రా శివరామకృష్ణ, ముంద్రా రంగారావు, ఎర్రమల బెంజిమెన్, అల్లగాని శరబయ్య, మాజీ ఎంపిటిసి ఎర్రమల క్రాంతి కుమార్, నేల వెల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే...**

చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి మూడు పాల పండ్ల ఎడ్ల పందెలను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు పోరస్ జీఎమ్ అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి,మాజీ వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్, నాయకులు సామినేని రమేష్, కనగాల రాధాకృష్ణ,యరమాల బెంజిమాన్, ముంద్ర శివరామకృష్ణ, క్రాంతి కుమార్, నేలవెల్లి నారాయణ, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

**-రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు ఇవ్వకపోవడం దారుణం**
**-రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్**



**కోదాడ, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు గడుస్తున్నా నేటి వరకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ్మరకు చెందిన పలువురు రైతులు రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన పంటకు ప్రభుత్వం బోనస్ డబ్బులు ఇస్తామని ప్రకటించడంతో తామంతా సహకార సంఘాల ద్వారా ప్రభుత్వానికి ధాన్యం విక్రయించామని నేటికీ రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామినేని సతీష్, కనగాల పూర్ణచందర్ రావు, మాతంగి ప్రసాద్, మందారపు వెంకటేశ్వర్లు, సైదులు, వెన్నబోయిన శ్రీను, దంతాల గోపి,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు......

# పశువులను అక్రమరవాణా చేస్తున్న వాహనం పట్టివేత



**చౌటుప్పల్, ఫిబ్ర వరి 17 (నినాదం న్యూస్):** పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ నుండి హైదరాబాద్‌కు అశోక్ లేలాండ్ వాహనంలో 9పశువులను అక్రమంగా తరలిస్తుండగా పంతంగి టోల్‌గేట్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ కాలె గోపి, వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# 30 ట్రిప్పుల ఇసుక డంపు సీజ్



**కోదాడ/రూరల్, ఫిబ్ర వరి 17 (నినాదం న్యూస్):** అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారు లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రీచ్ లను తనకి చేయాలని జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు ఆదేశాలు జారీ చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు రెవెన్యూ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనేఅక్రమంగా దొంగతనంగా కోదాడ మండలం మంగళ్ తండా గ్రామంలో అక్రమంగా ఇసుకను డంపు చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేశారు.మంగళ తండ గ్రామానికి చెందిన రమావత్ జబ్బర్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా, దొంగతనంగా సుమారు 30 ట్రిప్పుల ఇసుకను వాగులో నుండి తరలించి మంగళ్ తండా గ్రామ శివారులో డంపు చేసారు.కోదాడ తాసిల్దార్ ఎండి. వాజిద్ ఇసుక డంపును సీజ్ చేసి దరఖాస్తు ఇవ్వగా ధరావత్ జబ్బార్ పై కేసు నమోదు చేసినట్లు కోదాడ రూరల్ ఎస్సై ఎం అనిల్ రెడ్డి తెలిపారు....

# కోదాడ డాన్స్ మాస్టర్‌కి చిన్న జీయర్ స్వామి అభినందనలు..



**కోదాడ, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** కోదాడకు చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ మేకల వెంకటేష్ సోమవారం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ ముచ్చింతల సమత మూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతా కుంబ్ 2025-108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలలో భాగంగా... ఘంటసాల పవన్ కుమార్ ఆధ్వర్యంలో 3000 మందితో మహాబృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమతా కుంబ్ రామానుజాచార్య 108 బ్రహ్మోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా నుంచి తమ వారాహి డాన్స్ అకాడమీని గుర్తించి ఆహ్వానించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడకు చెందిన... ప్రణవి,శ్రీ మనస్విని, మేళ్లచెరువు బాల తన్మై, వర్షిని, ఇరుగు ధన్య,హర్షిని ప్రియ,దేవర్షిని. పాల్గొని నృత్యం చేసినందుకుగాను.. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం అవార్డు అందజేసి సనాతన ధర్మాన్ని పాటిస్తూ హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ నాట్యంలో మంచి ప్రతిభను కనబరిచినందుకు చిన్నారులను చిన్న జీయర్ స్వామి అభినందించారని ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ మేకల వెంకటేష్ తెలిపారు.

# కులగణనకు మళ్ళీ అవకాశం



**కోదాడ/రూరల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేకు మళ్ళీ అవకాశం కల్పించిందని, సర్వేలో పాల్గొనని కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎంపీడీవో రామచంద్రరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో కులగణన సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. 100 శాతంసర్వే పూర్తయ్య విధంగా సహకరించవలసిందిగా కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు



**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోతూమాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుడిబండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి సలీమ్ తో సహా 40 కుటుంబాలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారి మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పులి తిరుపతి బాబు ,పులి చలమయ్య, సురరపు వంశీ, పులి కేసు బాబు, పెదమర్తి బాబు, కందుకూరి ఉపేందర్, నవ్వరపు రమేష్, మందుల నరసయ్య, నూకపంగు లాజర్, పులి శ్రీను, పులి వెంకటి, ఎలమర్తి వంశీ, పులి రోశయ్య, పులి ప్రవీణ్, పులి రవీందర్, కష్టాల దిలీప్, ఎలమర్తి శ్రీను, నూకపంగ్ మహేష్, గడ్డం ఉపేందర్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు నాగరాజు, ఇర్ల నవరత్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ అరవింద్‌ని సన్మానించిన

# అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత మొదటిసారిగా నగరానికి వచ్చిన పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్, బట్టికిరి ఆనంద్ పాల్గొన్నారు.

### సుబాబుల్ ధర తగ్గింపుపై

# చర్యలు తీసుకోండి

### అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**ఖమ్మం, ఫిబ్రవరి17( నినాదం న్యూస్ ):** సుబాబుల్, జామాయిల్ ధరను తగ్గించి రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ధర తగ్గింపుపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల నేతలు కోరారు. సోమవారం ఈ మేరకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్కు వినతి పత్రం సమర్పించారు. సుబాబుల్, జామాయిల్ కొనుగోలు చేస్తున్న మూడు కంపెనీలు సిండికేట్గా మారి ధర తగ్గిస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇష్టానుసారంగా ధర నిర్ణయించడంతో ఒక్కో రీతిలో కొనుగోలు చేస్తున్నారని ఇటీవల 3 నుంచి 11 వందల రూపాయల వరకు టన్నుకు ధర తగ్గించా రని తెలిపారు. ఇవే కంపెనీలు అధిక మొత్తం చెల్లించి దిగుమతి చేసుకుం టున్నాయని, అటవీ శాఖ నుంచి సైతం అధిక ధరకు కొనుగోలు చేస్తూ కేవలం రైతులను మాత్రమే దెబ్బతీస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తగు పరిశీలన చేస్తామని కంపెనీలతో మాట్లాడి తగు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘాల నేతలు కొండపర్తి గోవిందరావు, పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి రమేష్, అడపా రామకోటయ్య, వట్టికొండ శ్రీనివాస్, నల్లమోతు శ్రీనివాస్, వేములపల్లి సుధీర్, ఏలూరి నాగేశ్వరరావు, చుంచు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి మాల్దీవుల బృందం



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్ ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నేటి నుంచి మూడు రోజులపాటు మాల్దీవుల అధికారిక బృందం పర్యటించనుంది. 29 మందితో కూడిన బృందం ఈ పర్యటనలో పాల్గొననున్నారు. షెడ్యూల్ ప్రకారం 18 న ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి, మండల స్థాయి అధికారులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం ముల్కనూర్ గ్రామపంచాయతీ ని సందర్శిస్తారు. 19 న ములుకనూరు మహిళా డెయిరీ, ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని సందర్శించి, అక్కడ నిర్వహించే కార్యకలాపాలను గూర్చి తెలుసుకుంటారు. అనంతరం గ్రామీణ ఉపాధి హామీ పనులు, మహిళా సంఘాల పనితీరును పరిశీలిస్తారు. 20 న వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి, పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలను సందర్శించనున్నారు.

# పాలడుగు పాపారావు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, ఫిబ్రవరి17( నినాదం న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ శ్రీనివాస్ నగర్ పెట్రోల్ బంక్ పక్క సందులో మాజీ కార్పొరేటర్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు పాలడుగు పాపారావు ఆధ్వర్యంలో సోమవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపారు . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . మరల తిరిగి మాజీ సీఎం కేసీఆర్ అధికారంలోకి రావాలని అప్పుడే బడుగు బలహీన వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు . ర్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డేల్లి లెనిన్ చౌదరి , దేశ బోయిన తిరుపతయ్య , ఎస్కే మస్తాన్ , వడ్డేల్లి వెంకటనారాయణ , ఎస్సీ సెల్ నారమళ్ళ వెంకన్న , కుమ్మరి వెంకటేశ్వర్లు , పల్లి ఉపేందర్ , తెలంగాణ ఉద్యమకారుడు నెమలికొండ వంశీ , ఎర్రబోయిన లక్ష్మయ్య , ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు .

# చిన్నగొల్లగూడెంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు





**దమ్మపేట, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జలగం వాసుబాబు, రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మచ్చలు ముత్యాలు, మచ్చల వెంకటేష్, మచ్చల శ్రీను, కందుకూరి రాంబాబు, ముత్తిని రామకృష్ణ, రావుల విశ్వనాధం, పండు, మేకల వెంకటేశ్వరరావు, గుర్రం వెంకటరమయ్య, తోట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రివేళ హెూటళ్ళ నిర్వాహణ కోసం ఎమ్మెల్యేకు వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో హెూటళ్ళ నిర్వాహణ కోసం రాత్రి 12 గంటల వరకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ హెూటల్, రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ నగరంలో రాత్రి 10:30కే హెూటళ్ళను, రెస్టారెంట్లను మూసివేయాలని వచ్చిన ఉత్తర్వుల వల్ల తమ వ్యాపారం దెబ్బతింటుందని వారు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లేకుండాపోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల ప్రకారం అధికార యంత్రాంగం చేపట్టిన చర్యల విషయంలో పునరాలోచన చేయాలని కోరారు. నగరంలో శాంతిభద్రతల విషయంలో ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో హెూటళ్ళను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచే విషయంపై అధికార యంత్రాంగంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికార యంత్రాంగంతో మాట్లాడి హెూటళ్ళ నిర్వాహణ సమయాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అధ్యక్షులు గంగారెడ్డి, ఉపాధ్యక్షులు అక్బర్ అలీ, ప్రధానకార్యదర్శి సంపత్ రెడ్డి, కోశాధికారి సుమన్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ అలీ తదితరులున్నారు.

### ఘనంగా మాజీ సీఎం

# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** కెసిఆర్ జన్మదినం సందర్భంగా కోనాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన ఇంటికి గృహప్రవేశం –కారణజన్ముడు కేసీఆర్ గారి జన్మదినం రోజున ఉప్పల వెంకటేష్ గారు నిర్మించిన ఇంటిని నిరుపేదలకు అందించడం గొప్ప వరం – మాజీ శాసనసభ సభ్యులు గువ్వల బాలరాజు,కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల వెంకటేశ్ చేస్తున్న సేవలను వెలకట్టలేనివి – మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్, భగవంతుడు నాకు, మా కుటుంబానికి కల్వకుర్తి నియోజకవర్గం లోని పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించడాని గొప్పగా భావిస్తున్న – ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్య మంత్రివర్యులు గౌరవనీయులు పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని కోనాపూర్ గ్రామంలోని బొడ్డుపల్లి జంగమ్మ అనే నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నగారు సహకారంతో నిర్మించిన ఇంటిని కెసిఆర్ జన్మదినం సందర్భంగా గృహప్రవేశం చేయించి గువ్వల బాలరాజు మరియు జైపాల్ యాదవ్ చేతుల మీదుగా గృహప్రవేశం చేయడం జరిగింది.

# ఐ స్క్రీనింగ్‌పై నిర్ధిష్ట ప్రణాళికలు సిద్దం చేయాలి...

## - జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డా. జగదీశ్వర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలల్లో చేపట్టే స్కూల్ ఐ స్క్రీనింగ్‌పై నిర్ధిష్ట ప్రణాళికలు సిద్దం చేయాలని జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ ఐస్క్రీనింగ్ ను ఆర్బిఎస్కే ప్రోగ్రాం ఆర్ బి ఎస్ కే కార్యక్రమం ద్వారా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో పాఠశాల విద్యార్థులకు ఐస్క్రీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలున్న స్కూల్ విద్యార్థుల నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని ప్రణాళికయుతంగా ఒక్కొక్క రోజు 100 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. స్కూల్ విద్యార్థుల ఐస్క్రీం వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విద్య శాఖ వైద్య విధాన పరిషత్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి రెండు దఫాలలో ప్రభుత్వ స్కూల్లో ఆశ్రమ, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, కస్తూరిబా గాంధీ బాలిక స్కూళ్లలో కంటి సమస్యలపై స్క్రీనింగ్ నిర్వహించి 1427 మంది పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆర్బిఎస్‌కే వాహనాల ద్వారా స్కూలు విద్యార్థులను జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తీసుకువచ్చి రీ - స్క్రీనింగ్ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆర్బిఎస్కే ప్రోగ్రాం అధికారి డాక్టర్. రణధీర్ తెలిపారు. ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ,డాక్టర్. ఆఫ్రిన్, ఆప్తల్మిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్ రెడ్డిలు స్కూల్ విద్యార్థులకు ఐ,రీ- స్క్రీం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్. నరహరి ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్. వెంకటేష్ డాక్టర్. నవీన్ , డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, ఫార్మసిస్టులు, డీఈవో అనిల్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటిమామిడిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### పోడు పట్టాలు ఇచ్చి గిరిజనులను ఆదుకున్న, కేసిఆర్: మండల అధ్యక్షులు గంప రాంబాబు

**వెంకటాపురం(నూగూరు)ఫిబ్రవరి 17,నినాదం న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు పోటు పట్టాలు అందించి ఆదివాసీలను ఆదుకున్న దేవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని వెంకటాపురం బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు. బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఒంటిమామిడి గిరిజన గ్రామంలో బీఆర్ఎస్ అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ కన్వీనర్ గొడవర్తి నరసింహమూర్తి గంప రాంబాబు చిడెం రవి కుమార్ మాట్లాడారు తెలంగాణ సాధించటంతో పాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు తెలంగాణకు మార్గదర్శి జాతిపిత కెసిఆర్ అని ఆయనను అభివర్ణించారు.మన ఊరిలో మన రాజ్జామ్ తీసుకువచ్చిన మహా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని అన్నారు కాగా పోడు భూములు అందించిన కేసీఆర్ జన్మదిన న్ని ఒంటి మామిడి ఆదివాసీలు వినూత్నంగా కెసిఆర్ అనే పేరును అరటి పండ్ల తో రాసి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కేసీఆర్ హయాంలో అత్యధికంగా బర్లగూడెం పంచాయతీ




పరిధిలో పోడు భూములకు పట్టాలు వచ్చినందుకు గుర్తు చేసుకుంటూ గిరిజన మహిళలు పాలాభిషేకం చేశారు . కేసీఆర్ జన్మదినాన్ని పార్టీ శ్రేణులు, అభిమానులు, సాధారణ ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. జననేతకు అభిమానంతో వినూత్న రీతుల్లో శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు వేల్పూరి లక్ష్మి నారాయణ మద్దుకూరి నెహ్రు జాగర శాంతమూర్తి యాదవ్ సతీష్ గడ్డం వివేక్ ఉదయ్ కిరణ్ నాని రవి మహిళనాయకులు పూజారి అది లక్ష్మి పెనుమచ్చ మాధురి జానకమ్మ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం
### మెరుగైన విద్య అందించాలి
### నీలంపల్లి వద్ద ఇచ్చంపల్లి ప్రాజెక్టు పరిశీలన






**మహదేవపూర్ ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో ని అటవీ గ్రామాలలో సోమవారం జిల్లా కలెక్టర్ పర్యటించారు. జిల్లాలోని శివారు గ్రామమైన తుమ్మేటిగూడెంలో ని ఎంపీపీ ఎస్ అంగన్వాడి కేంద్రాలు గ్రంధాలయాం, గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల విధులు మధ్యాహ్న భోజనం మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు, విద్యార్థులతో పాఠాలు చదివించి బాగా చదవాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రంథాల యాన్ని పరిశీలించి గ్రంథాలయానికి అవసరమైన రాక్స్ కుర్చీలు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్త కాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు చెప్పే పద్యాలను విని అభినందించారు, అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరగా సంక్షేమ అధికారి ద్వారా ప్రతిపాదనలు పంపాలని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు . విద్యా ర్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం భోజనం అందించార అని అడిగి తెలు సుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం



సరైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు విద్యార్థుల వివరాలు అపార్ ఐడి లో నమోదు చేయాలని పాఠశాలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యాల చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.

ఆశ్రమ పాఠశాలలో మరు గుదొడ్లు కిటికీలకు తలుపులకు గ్రీన్ బోర్డ్స్ మం`మ్మతుల తదితర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని, నిర్మాణంలో ఉన్న అంగన్వాడి భవనాన్ని తరితగతిన పూర్తి చేయాలని అధికారులకు అన్నారు.నీరంపల్లి వద్ద బ్రిటిషర్లు నిర్మించిన ఇచ్చంపల్లి ప్రాజెక్టును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, తాసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ ప్రకాష్ రెడ్డి, టిడిపి ఓ రాధిక, ఏపీఎం సునీత, పంచాయితీ కార్యదర్శి వినయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో జాతరలో ఉచిత వైద్య శిబిరాలపై సమీక్ష...



**ములుగు ప్రతినిధి, (నినాదం):** మినీ మేడారం జాతర సందర్భంగా మేడారంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు సమీక్ష నిర్వహించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బం దితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలను చర్చించారు. జనవరి 26నుంచి ఈ నెల 16వరకు మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, టీటీడీ కళ్యాణ మండపం, మేడారం, బస్టాండ్, జంపన్న వాగు, బయ్యక్క పేట, కొండాయి, ఐలాపూర్లలో నిర్వహించామని తెలిపారు, సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన 3197 భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించామని, ఇందులో 602 మంది ఇన్ పేషెంట్ గా, తేనెటీగలు, తేలు, కోతులు, కుక్కలు కరిచిన వ్యక్తులకు, అస్తమా, మధుమేహము, హైపర్ టెన్షన్, వాంతులు విరోచనాలు, జ్వరం ఇతర ఇబ్బందులతో వచ్చిన భక్తులకు వైద్య ఆరోగ్య సేవలు అందించామని తెలిపారు. అంతేకాకుండా మేడారంలో చికెన్, మటన్ షాపుల నిర్వాహకులకు కోళ్లు, గొర్రెల వ్యర్థాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం చేసే సిబ్బందితో శుభ్రం చేయాలని, కోళ్లు, గొర్రె మాంసాలపై, తినుబండారాలపై ఈగలు వాడ కుండా కవరుతో కప్పాలని వైద్య సిబ్బందితో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో నిరంతర వైద్య సేవలతో, సమన్వయంతో కలిసి పనిచేసిన, డిప్యూటీ డిఎంహెచ్వోలు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్కు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులకు, ఫార్మసిస్టులకు డాటా ఎంట్రీ ఆపరేటర్స్ కు, ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. గోపాల్ రావు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ,డెమో సంపత్, ఎస్ఓ స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** తెలంగాణ జాతిపిత బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను తాడ్వాయి మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారాలమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ సీఎం కెసిఆర్ ఇచ్చిన పోడు పట్ట భూమిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో చాలా నష్టానికి గురవుతుందని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక సారలమ్మలను మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, తెలంగాణా ఉద్యమకారుడు సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్లు గడ్డం అరుణ, చిడం బాబురావు, జాజా చంద్రం, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహనరావు, నూశెట్టి రామేష్, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రేగా నర్షయ్య, మహిళా అధ్యక్షురాలు సోమా నాగమ్మ, సీనియర్ నాయకురాలు సువర్ణమ్మ, మాజీ ఎంపీటీసీ దానుక నర్సింగారావు, సమన్వయ కమిటీ సభ్యులు కొండూరి నరేష్, జీడీ బాబు, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ గ్రామం కమిటీ అధ్యక్షులు గజ్జెల మహేష్, కోర్నిబెల్లి శేషగిరి, కాయం ఎల్లయ్య, సీనియర్ నాయకులు సిద్దబోయిన వసంతరావ్, ఎండీ రఫిక్, బెండల నర్సయ్య, రాజిరెడ్డి, కోటయ్య, వల్లెపు సారయ్య, ప్రసాద్ చారీ, బాసాని రామకృష్ణ, సతీష్ చారీ, ఆలం అర్జున్, సంఖ్య శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.